నీటి ట్యాంకర్లను బ్లాక్‌లో అమ్మితే చర్యలు

జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ) : నీటి ట్యాంకర్లను అక్రమంగా బ్లాక్‌లో అమ్మితే కఠిన చర్యలు తప్పవని జలమండలి ఎండీ అశోక్‌రెడ్డి హెచ్చరించారు. ఈ మేరకు బుధవారం ఖైరతాబాద్‌లోని ప్రధాన కార్యాలయంలో ఐటీ విభాగం అధికారులతో ట్యాంకర్ మేనేజ్‌మెంట్‌పై ఎండీ అశోక్‌రెడ్డి సమీక్షా సమావేశం నిర్వహించారు. ఆయన మాట్లాడుతూ.. గతేడాది కాలంలో అత్యధిక ట్యాంకర్‌లు బుక్ అయ్యాయని, ఇదే సమయంలో 40మందికిపైగా డ్రైవర్‌లు అక్రమాలకు పాల్పడినట్లు గుర్తించడం జరిగిందన్నారు. తప్పుడు పద్ధతిలో ట్యాంకర్లను బుక్ చేసి ఎక్కువ ధరకు అమ్ముకోవడానికి తెరలేపారన్నారు. ట్యాంకర్ బుక్ చేసుకోలేని వారి క్యాన్ నంబర్‌లను గుర్తించి, వారి నంబర్‌కు డ్రైవర్‌ల నంబర్‌లు అనుసంధానం చేసి.. వాళ్లే డొమెస్టిక్ అవసరాల కోసం బుక్ చేసి బ్లాక్‌లో అమ్మినట్లు గుర్తించామన్నారు. అత్యధికంగా ఒక్కో క్యాన్‌పై వంద ట్రిప్పులకు పైగా బుక్ చేసినట్లు ప్రాథమికంగా గుర్తించినట్లు చెప్పారు. దీనికి సంబంధించి లోతుగా అధ్యయనం చేసి వివరాలను సేకరించాలని అధికారులను ఆదేశించారు. ఏ ట్యాంకర్ ఓనర్ అయినా, డ్రైవర్ అయినా అక్రమాలకు పాల్పడితే బ్లాక్ లిస్టులో పెట్టడమే కాకుండా కఠిన చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. దీంతోపాటు గతేడాది అక్రమ పద్ధతిలో ట్యాంకర్‌లు బుక్ చేసిన మొబైల్ నంబర్‌లు, క్యాన్ నంబర్లను బ్లాక్ చేయనున్నట్లు తెలిపారు. ఈ సమావేశంలో ఈడీ మయాంక్ మిట్టల్, ఐటీ విభాగం అధికారులు పాల్గొన్నారు.

సైబరాబాద్‌లో 20మంది ఎస్ఐలు బదిలీ

సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): సైబరాబాద్ పోలీస్ కమిషనరేట్ పరిధిలోని వివిధ ఠాణాలు, ఇతర విభాగాల్లో విధులు నిర్వర్తిస్తున్న 20మంది సబ్‌ఇన్‌స్పెక్టర్లకు స్థాన చలనం కల్పిస్తూ సీపీ అవినాష్ మహంతి బుధవారం ఉత్తర్వులు జారీ చేశారు.

కెనరా బ్యాంక్ Canara Bank (పూర్వపు సిండికేట్ బ్యాంక్) Syndicate

సికింద్రాబాద్ ప్యాట్నీ సర్కిల్ బ్రాంచి (13018)
ఇం.నెం. 8-1-384, 385 మరియు 468, రాష్ట్రపతి రోడ్, సికింద్రాబాద్-500003

డిమాండ్ నోటీస్ రద్దు

21-12-2024న ప్రచురించబడిన డిమాండ్ నోటీస్‌ను చూడండి. రుణగ్రహీత M/s. Maiwir ఇంజినీరింగ్ ప్రైవేట్ లిమిటెడ్ పేరున తెలిపిన ఆస్తులకు సంబంధించి 21-12-2024న ప్రచురించబడిన డిమాండ్ నోటీస్ షెడ్యూల్ ఆస్తులలో అచ్చుసంబంధమైన తప్పులు ఉన్నందున రద్దుచేయబడినది/ఉపసంహరించుకోబడినది.
* అన్ని సవరణలతో తాజా నోటీస్ జారీ చేయబడును.

తేది: 05-02-2025 ప్రదేశం: హైదరాబాద్ అధీకృత అధికారి, కెనరా బ్యాంక్

10 గ్రాములు.. ₹87000

భారీగా పెరుగుతున్న బంగారం ధరలు

నెల రోజుల్లో రూ.10వేల వరకు..

తగ్గుముఖం పట్టిన వ్యాపారాలు



అబిడ్స్, ఫిబ్రవరి 5 : బంగారం ధర రోజు రోజుకు పెరుగుతుండడంతో వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. నెల రోజుల వ్యవధిలోనే దాదా పు రూ.10వేలు పెరగడంతో ప్రధానంగా వివాహాలు చేసేవారికి పెద్ద భారంగా మారింది. జనవరి 1న పది గ్రాముల బంగారం ధర రూ.77000 ఉండగా.. నెల రోజుల్లో దాదాపు పది వేలవరకు పెరిగి బుధవారం మార్కెట్‌లో రూ.87,000వరకు చేరింది. జంట నగరాల్లో ప్రధాన బంగారం మార్కెట్ ప్రాంతాలైన అబిడ్స్, సిద్ధంబర్ బజార్, గుల్జార్ హౌజ్, సికింద్రాబాద్, మెహిదీపట్నం, బషీర్‌బాగ్, అత్తాపూర్, తదితర ప్రాంతాల్లో ప్రతి నిత్యం కోట్లాది రూపాయల్లో వ్యాపారం జరుగుతోంది. కానీ బంగారం ధర భారీగా పెరగడంతో దుకాణాల్లో వ్యాపారాలు 60 నుంచి 70 శాతం తగ్గుముఖం పట్టాయి. పది గ్రాముల బంగారం ధర రూ.50 వేల నుంచి చాలా స్పీడుగా పెరిగి.. బుధవారం పది గ్రాముల ధర రూ.87,000వరకు చేరుకుంది. గత కొంత కాలంగా బంగారం ధరలు క్రమ, క్రమంగా పెరుగుతూ వస్తుండడంతో వినియోగదారులు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు. పెళ్లిళ్ల సీజన్‌లో బంగారం ధర భారీగా పెరుగుతుండ డంతో ఆందోళన చెందుతున్నారు. దీంతో అత్యవసరమైన వారు మాత్రమే కొనుగోళ్లు చేస్తుండడంతో పెద్ద మొత్తంలో అమ్మకాలు తగ్గు ముఖం పట్టాయి. ఒకప్పుడు సిద్ధంబర్‌బజార్ ప్రాంతంలో ఉన్న బంగారం దుకాణాలు వినియోగదారులతో కిటకిటలాడేవి... ధరల పెరుగుదలతో ఇప్పుడు దుకాణాలు బోసిపోతున్నాయి.

60 శాతం తగ్గిన అమ్మకాలు..

బంగారం ధరలు భారీగా పెరగడంతో మార్కెట్‌లో అమ్మకాలు తగ్గి పోయాయి. వివాహాది శుభకార్యాలు చేసేందుకు మంచి ముహూర్తాలు ప్రారంభం కావడంతో ప్రతి సంవత్సరం మాఘ మాసంలో పెద్ద ఎత్తున బంగారం, వెండి విక్రయాలు చోటుచేసుకుంటాయి. బంగారం, వెండి ఆభరణాల దుకాణాలు ఉదయం నుంచి రాత్రి వరకు కిటకిటలాడేవి. ఇప్పుడు మాఘ మాసం ప్రారంభమై మంచి ముహూర్తాలు మొదలైనప్పటికీ బంగారం ధరలు భారీగా పెరగడంతో బంగారం అమ్మకాలు దాదాపు 60 శాతం వరకు తగ్గుముఖం పట్టగా దుకాణాలు బోసిపోతున్నాయి. వినియోగదారులు అత్యవసరమైతేనే బంగారం, వెండిని కొనుగోలు చేస్తుండడం వల్ల వ్యాపారాలు భారీగా తగ్గాయని ఓ వ్యాపారి ఆందోళన వ్యక్తం చేశారు. ఈ ధరలు ఎక్కడికి వెళ్తాయో అర్థం కావడం లేదని ఆయన పేర్కొన్నారు.

లక్ష వరకు పెరిగేనా..?

పది గ్రాముల బంగారం ధర బుధవారం రూ.87,000 వరకు చేరగా.. అది లక్షకు చేరుతుందా.. అని వినియోగదారులు ఆందోళన చెందుతున్నారు. గతంలో పలుమార్లు ధరల్లో మార్పు వచ్చినా వెంటనే తగ్గి.. పెరిగేవి.. ఇప్పుడు అర్థంకాని పరిస్థితిలో వ్యాపారులు ఉన్నారు. వినియోగదారులు తమకు తెలిసిన బంగారం, వెండి వ్యాపారులను కలిసి వాకబు చేస్తూ కొనుగోళ్లను వాయిదా వేసుకుంటూ వస్తున్నారు. బంగారం ధరలు మాత్రం కొంచెం తగ్గినట్టే తగ్గి తిరిగి పెరుగుతుండడంతో వ్యాపారాలు పూర్తిగా తగ్గుముఖం పడుతున్నాయి.

రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేస్తున్న మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు

తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు

మణికొండ, ఫిబ్రవరి 5: మణికొండ రెడ్డి ఫౌండేషన్ కార్యవర్గ సభ్యులు బుధవారం రాయదుర్గం పోలీస్‌స్టేషన్‌లో ఎమ్మెల్సీ తీన్మార్ మల్లన్నపై ఫిర్యాదు చేశారు. ఈ సందర్భంగా ఫౌండేషన్ సభ్యులు మాట్లాడుతూ..ఇటీవల మాట్లాడిన తీన్మార్ మల్లన్న మాటలు, చేష్టలు రెడ్డి మనోభావాలను దెబ్బతీసే విధంగా ఉన్నాయని అన్నారు. ఈ మాటలు తెలంగాణ రాష్ట్రంలోని ప్రజల మధ్య విభేదాలు సృష్టించి, శాంతి భద్రతలకు విఘాతం కలగడానికి ఆస్కారం ఉందని, అందుకే తీన్మార్ మల్లన్నపై కఠిన చర్యలు తీసుకోవాలని కోరారు. మణికొండ రెడ్డి ఫౌండేషన్ సభ్యులు నరేందర్‌రెడ్డి, రమణారెడ్డి, శ్రీకాంత్‌రెడ్డి, శ్రీపతిరెడ్డి, రామసుబ్బారెడ్డి, సుబ్బారెడ్డి, ప్రభాకర్‌రెడ్డి, రామలింగారెడ్డి, శివారెడ్డి, బాలవెంకట్‌రెడ్డి, సైదిరెడ్డి, శరత్‌రెడ్డి, వెంకటరమణారెడ్డి, కిషన్‌రెడ్డి, అన్వేష్‌రెడ్డి, రాఘవరెడ్డి, కృపాకర్‌రెడ్డి, ధర్మేందర్‌రెడ్డి, రామిరెడ్డి, శ్యామ్‌సుందర్‌రెడ్డి, సాకేత్‌రెడ్డి, గణేశ్‌రెడ్డి పాల్గొన్నారు.

ప్రేమ విఫలమై..యువకుడు ఆత్మహత్య

శేరిలింగంపల్లి, ఫిబ్రవరి 5 : ప్రేమ విఫలమై.. ప్రియురాలికి వీడియోకాల్ చేసి ఓ యువకుడు ఉరివేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ సంఘటన రాయదుర్గం పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. పోలీసుల వివరాల ప్రకారం...ఒడిశా రాష్ట్రానికి చెందిన వర్మ ప్రధాన్ (29) నగరానికి వలసవచ్చి నెలరోజులుగా రాయదుర్గం మల్కంచెరువు సమీపంలోని అపర్ణ నిర్మాణ సంస్థ లేబర్ క్యాంపులో ఉంటూ క్రేన్ ఆపరేటర్‌గా పనిచేస్తున్నాడు. కాగా.. ఒడిశాలో ఓ యువతిని ప్రేమిస్తున్నాడు. ఇటీవల వారిద్దరి మధ్య మనస్పర్థలు నెలకొన్నాయి. ఈ క్రమంలో బుధవారం సాయంత్రం ప్రియురాలికి వీడియో కాల్ చేసిన ప్రధాన్.. తాను ఉంటున్న లేబర్‌క్యాంపు రూంలో ఫ్యాన్‌కు ఉరివేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. స్థానికుల సమాచారంతో పోలీసులు మృతదేహాన్ని పోస్టుమార్టం నిమిత్తం ఉస్మానియా మార్చురీకి పంపించారు. పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

సాఫ్ట్‌వేర్ ఉద్యోగి ..

వెంగళరావునగర్, ఫిబ్రవరి 5 : నాకు ఈ జీవితం నచ్చడం లేదు.. నన్ను క్షమించండి..అంటూ సూసైడ్ నోట్ రాసి ఓ సాఫ్ట్‌వేర్ ఇంజినీర్ ఉరేసుకుని ఆత్మహత్యకు పాల్పడ్డాడు. ఈ ఘటన ఎస్ఆర్ నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో చోటు చేసుకున్నది. ఇన్‌స్పెక్టర్ శ్రీనాథ్ రెడ్డి కథనం ప్రకారం..జిగిత్యాల జిల్లా, బుగ్గారం మండలం, గోపాలపురం గ్రామానికి చెందిన గంతుల కుమార్ (28) ఎస్ఆర్‌నగర్, బీకే గూడలోని మాత టెంట్‌హౌస్ సమీపంలో స్నేహితులతో కలిసి ఉంటున్నాడు. కుమార్ సాఫ్ట్‌వేర్ ఉద్యోగం చేస్తున్నాడు.. కాగా.. రూంలో ఉండే గంగాధర్ బుధవారం ఉదయం తలుపు తెరిచేందుకు ప్రయత్నించగా లోపలి నుంచి గడియ బిగించి ఉంది. అనుమానం వచ్చి పోలీసులకు సమాచారం అందించాడు. ఘటనా స్థలానికి చేరుకున్న పోలీసులు తలుపులు పగలగొట్టి చూడగా..కుమార్ ఫ్యాన్‌కు ఉరేసుకుని వేలాడుతూ కనిపించాడు. ఆత్మహత్య చేసుకునే ముందు రాసిన సూసైడ్ లేకను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. అందులో ఈ జీవితం నాకు నచ్చడం లేదు..నన్ను క్షమించండి అంటూ రాసి ఉంది. కుమార్ మృతదేహాన్ని కిందకు దింపి పోస్టుమార్టం కోసం గాంధీ మార్చురీకి తరలించారు. తండ్రి గంగయ్య ఫిర్యాదు మేరకు పోలీసులు కేసు దర్యాప్తు చేస్తున్నారు.

ఐటీ ఉద్యోగిని..

మాదాపూర్, ఫిబ్రవరి 5 : అనారోగ్య సమస్యలతో బాధపడుతున్న ఐటీ ఉద్యోగిని భవనంపై నుంచి దూకి ఆత్మహత్య చేసుకున్నది. ఈ సంఘటన మాదాపూర్ పోలీస్‌స్టేషన్ పరిధిలో ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. పశ్చిమబెంగాల్‌కు చెందిన రిటోజ బసు (22) నగరంలోని ఓ ఐటీ సంస్థలో హెచ్ఆర్‌గా విధులు నిర్వహిస్తూ, సిద్ధిక్‌నగర్‌లో స్నేహితులతో కలిసి ఉంటుంది. ఈ నెల 3న తానుంటున్న అపార్ట్‌మెంట్‌లోని 6వ అంతస్తు నుంచి కిందకు దూకి ఆత్మహత్యాయత్నం చేసుకుంది. దవాఖానకు తరలిస్తుండగా మార్గమధ్యలో మృతి చెందింది. కాగా అనారోగ్య సమస్యలతో ఆత్మహత్యకు పాల్పడినట్లు పోలీసులు తెలిపారు.

పోక్సో కేసులో నిందితుడికి జైలు

సిటీబ్యూరో, ఫిబ్రవరి 5(నమస్తే తెలంగాణ): బహదూర్‌పురలో బాలికను లైంగిక వేధింపులకు గురిచేసిన నిందితుడికి నాంపల్లి పోక్సో సెషన్స్ కోర్టు బుధవారం 25ఏళ్ల జైలుశిక్ష, పదివేల రూపాయల జరిమానా విధించినట్లు సౌత్‌జోన్ లా అండ్ ఆర్డర్ డీసీపీ స్నేహమెహ్రా ఒక ప్రకటనలో తెలిపారు. 2020లో బహదూర్‌పుర పీఎస్ లిమిట్స్‌లో బాలికపై లైంగిక వేధింపులకు పాల్పడిన జహనామాకు చెందిన మహ్మద్ ఫరీద్ అనే వ్యక్తిపై పోక్సో యాక్ట్ కింద కేసు నమోదు చేసి కోర్టుకు తరలించామని తెలిపారు. ఈ కేసులో నిందితుడి నేరారోపణ రుజువైన నేపథ్యంలో అతనికి 25 ఏళ్ల జైలుశిక్షతోపాటు పదివేల రూపాయల జరిమానా విధిస్తూ నాంపల్లి పన్నెండవ అడిషనల్ సెషన్ జడ్జి టి.అనిత తీర్పునిచ్చారు. ఈ కేసులో నిందితుడికి శిక్ష విధించేందుకు కావలసిన ఆధారాలు సేకరించిన ఇన్వెస్టిగేషన్ ఆఫీసర్ అంజయ్య, భిక్షం రెడ్డిల, కేసును మానిటర్ చేసిన భరోసా బృందం డీసీపీ లావణ్యానాయక్ జాదవ్, ఏసీపీ లక్ష్మీప్రసన్న, ఇన్‌స్పెక్టర్ జ్యోత్స్న, సెంటర్ అడ్మిన్ మేరి అగస్టిన్‌లన్ను స్నేహమెహ్రా అభినందించారు.

నగదు, నగలతో పరార్

వ్యాపారి ఓంప్రకాశ్

జగద్గిరిగుట్ట, ఫిబ్రవరి 5 : వినియోగదారుల నగదు, బంగారు నగలతో తాకట్టువ్యాపారి పరారయ్యాడు. ఈ ఘటన జగద్గిరిగుట్ట పోలీస్ స్టేషన్ పరిధిలో చోటుచేసుకున్నది. సీఐ నర్సింహ వివరాల ప్రకారం.. రాజస్థాన్‌కు చెంది న వ్యాపారి ఓంప్రకాశ్ గాజులరామా రం డివిజన్, చంద్రగిరినగర్‌లో నివాసముంటున్నాడు. మెదట రాందేవ్ జు వెల్లరీస్‌గా, ఆ తర్వాత శ్రీశివం జువెల్లర్స్ పేరుతో తాకట్టు, బంగా రు ఆభరణాల తయారీ షాప్ నిర్వహిస్తున్నాడు. స్వంత ఇల్లు ఉండడంతో పరసరప్రాంతాల ప్రజలు నమ్మి.. వినియోగదారులుగా మారారు. సూరారం, శివాలయనగర్, ప్రకాశం పంతులునగర్, చంద్రగిరినగర్, శ్రీనివాసనగర్‌కు చెందిన పలువురు సుమారు రూ.కోటి విలువైన నగలు, నగదు ఇచ్చారు. కొందరు తమ బంగారాన్ని తాకట్టు పెట్టి వాయిదాలు చెల్లిస్తూ వస్తున్నారు. మరికొందరు బంగారు నగలు చేయించుకునేందుకు అడ్వాన్స్ ఇచ్చారు. నేపథ్యంలో జనవరి 25 నుంచి దుకాణం మూసి ఉండడంతో బాధితులకు అనుమానం వచ్చి ఫోన్‌చేయగా పనిచేయడంలేదు. దీంతో బాధితులు పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేపట్టగా నిందితుడు ఏడాదిక్రితం తన ఇంటిని అమ్మినట్టు తేలింది.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

ఓం శివదుర్గా జ్యోతిష్యం

★వీరు శివదుర్గ దైవశక్తితో కేరళ సమాధి జపం సర్వమంత్ర సిద్ధి పొంది వున్నారు. అఘోర మరియు నాగసాధువులతో కలిసి సాధన పొంది వున్నారు. ఎటువంటి సమస్యలైనా 11 రోజులలో పరిష్కారం, శివం రోడ్. ఫోన్: 9866177085. NT-326945

PEST CONTROL

★KS పెస్ట్ కంట్రోల్ టేర్మిట్:10 సం॥ల గ్యారెంటీ, చెదలు, బొద్దింకలు, నల్లులు, బల్లులు, కిచెన్ జెల్ రీజనబుల్ ధరల్లో. 9494914020, 8686101598. NT-327477

TOURS & TRAVELS

★మహాదేవ టూర్స్: శివ భక్తులందరికీ శివోహం శాస్త్రి ది బెస్ట్ ఆఫర్: కేదార్‌నాథ్, బదరీనాథ్‌తో కలిపి 10 జ్యోతిర్లింగాల యాత్ర 23 ఏప్రియల్ నుండి 21 రోజులు, 3Ac రైలు, Ac వాహనం, భోజన వసతులతో రూ. 55,000/- @ 9676637578. NT-329201

WATER PROOFING

★శ్రీ సాయి భవానీ వాటర్ ప్రూఫింగ్: సీలింగ్, సైడ్‌వాల్స్, టెర్రస్, సీలింగ్, వాటర్ ట్యాంక్, సంపు, బాత్‌రూమ్స్, ఎటువంటి లీకేజైనా 10 సంవత్సరాల వారంటీతో చేయబడును. 9948270898. NT-329018

BUSINESS OFFER

★BANGARU WESTERN FINANCE LTD.: "Earn Good Revenue with a Risk-Free Gold Loan Franchise Opportunity! Start your Own Business with our trusted Gold-related Franchise and enjoy high returns with minimal risk. The potential for incredible profits. Contact us today to secure your future!". Contact No: 9566970924 / 8122744692. NT-329205

★మెడికల్, జనరల్ Items Supply చేసుకోవడానికి interested గల ఇన్వెస్ట్‌మెంట్ పార్టనర్ కావలెను. 8106734546. NT-329010

GOLD LOAN OFFER

★BANGARU WESTERN FINANCE LTD.: బంగారంపై అతి తక్కువ వడ్డీ 50 పైసలకే రుణాలు ఇవ్వబడును. పాత బంగారమును మార్కెట్ ధరకి కొనుగోలు చేయబడును. 7,200/- వరకు ఇవ్వబడును. పార్ట్‌టైం వ్యాపార మరియు ఉద్యోగ అవకాశాలు కలవు. Contact No: 9894394569 / 9398285868. NT-329206

GOLD FINANCE

★మీ బంగారం బ్యాంకుల్లోగానీ, మార్వాడీ షాప్స్, ఏ ఇతర ఫైనాన్స్‌లలో ఉన్నా, మా డబ్బుతో విడిపించి మార్కెట్ ధరకు కొనబడును. Ph: 9100329739. NT-326646

LEASE / RENT

★5 Floors Building Ladies Hostel sutbel @ Gowrishankar Colony, Rd.No. 10, Banjara Hills, Street No. 3, Hyd. 8142237799, 9701806246. NT-336650

PLOT FOR SALE

★HMDA Open Plots @ Kothur, 3 Km. to Banglore Highway. Farm Plots (3, 6, 9 Gunta) with Luxury Resort, Close to RRR, Near Tupran. Contact: 9908623214. NT-327471

★సాగర్ హైవేలో బొంగుళూరు జంక్షన్ ఆదిభట్ల మున్సిపాలిటీ వద్ద HMDA అప్రూవ్డ్ రెడీ టు కన్స్ట్రక్షన్ గేటెడ్ కమ్యూనిటీలో ఓపెన్ ప్లాట్లు అమ్మబడును. నియర్ బై TCS, Foxcon. 9000330596. NT-326638

★ఆర్గానిక్ ఫార్మ్‌ల్యాండ్, నియర్ యాదగిరిగుట్ట for S.Y. 2,999/- available 5 గుంట, 10 గుంటలు 1/2 ఎకరా 1 ఎకరా మోర్ కాంటాక్ట్ డీటెయిల్స్... 6304274859. NT-326649

★చౌటుప్పల్ దగ్గర హైవే వెంచర్ ప్లాట్లు HMDA, RERA అప్రూవ్డ్ గజం (21,999/-) ఆఫర్ రేటు 17,999/- కొద్దిరోజులు మాత్రమే. బ్యాంక్ లోన్. Ph: 9396882299. NT-329051

WANTED

★సొంత కారు ఉండి, HMDA & RERA & అపార్ట్‌మెంట్స్ & ఓపెన్ ప్లాట్స్ సేల్స్ చేయుటకు అనుభవం కలిగిన SMMS / AGMS / DGMS / GMS కావలెను. 7981217883. NT-329207

★Rs. 10,000/- PM శాలరీ, వాచ్‌మ్యాన్ Cum సూపర్‌వైజర్ @ ఆమన్‌గల్ ఫంక్షన్ హాల్ కొరకు కావలెను (Hyd నుండి 60 కి.మీ.). ఇంటర్, 50 సం॥లోపు & రూమ్ వసతి. ఫోన్: 9441015605. NT-329061

CHANGE OF NAME

★I, GANTA MADHU LATHA (Old Name), MADHAVI APOORI (New Name), D/o. Late Ganta Baburao, W/o. Rammohan Apoori, H.No. 12-11-940/A, Warasiguda, Secunderabad-500 061, TS, have Changed My Name as MADHAVI APOORI for all purpose. NT-327479

★I, VEDATI VEENA PRADEEPTHI, D/o. Vedati Raghupathi, Resident of 4-187/1, Plot 13, Road 2, Sri Satya Sai Nagar Colony, Jillelguda, Meerpet-500 097. Changed My Name from VEENA PRDEEPTHI GARNEPUDI to VEENA PRADEEPTHI VEDATI for all purposes. NT-Jella

★K.SRINIVAS, R/o. 3-91, Manoharabad (Mdl./dist.), Medak, Telangana-502 336, have Changed My Minor Son's Name from K MUKESH YADAV to KESHABOINA MUKESH YADAV. NT-41026

★I, GUNDA GANGA, W/o. Gunda Ranjit, R/o. H.No. 3465, New MIG, BHEL. Henceforth, My Name Changed from GANGA KUMARI KURAKULA to GUNDA GANGA as per Aadhar. NT-329023

★I, SUDHARANI TUMMALAPALLY, W/o. Thummalapally Satyanarayana Reddy, R/o. H.No. 11-20-8/220, Gangothri Apartments, HUDA Complex, Near Ramalayam, Saroornagar, K.V. Ranga Reddy Dist-500 035, Telangana. Changed My Name as YARAMADA SUDHARANI. NT-327024

★I, RAMAVATHU BALAJI PRASAD, S/o. R Ch Venkateshwara Naik, R/o. 12-11-263/1, Brahmana Basthi Lane, Warasiguda, Secundrabad, Hyd-500 061, have Changed My Name from RAMAVATHU BALAJI PRASAD to RAMAVATH BALAJI PRASAD. NT-327480

CHANGE OF NAME

★I, RAJKUMAR, S/o. Shrishailam Kulal, R/o. 8-293/D/5, Dwaraka Nagar, Golkonda, Hyd., TG-08. Changed My Name as KULAL RAJU. NT-329021

★I, U TANYA, D/o. U Praveen Kumar, R/o. 4-7-155/27, Pandu Ranga Nagar, Attapur, KV Rangareddy, TG-48. Changed My Name as UJJAIN CHOUDARY TANYA. NT-329021

★I, DAVARGAVE KRISHNA, S/o. Davargave Ramesh, R/o. 4-8-101, Sy.No. 106, Sai Nagar, Attapur, KV Rangareddy, TG. Changed My Name as DAWARGAWE KRISHNAJI RAO, S/o. Dawargawe Ramesh Rao. NT-329021

★I, PRABHA VATI, W/o. Udutala Tirpati Rao, R/o. 4-7-132/1, NM Guda, Attapur, KV Rangareddy, TG-48. Changed My Name as BALMUR PRABHAVATHI. NT-329021

LOST

★I, KOLADY ANTHONY RABINDRANATH, S/o. Kolady Narayana Rabindranath, R/o. Flat No. 301, A.P. Mansion, Dayanand Nagar, New Malakpet, Hyderabad-36. Lost My Original Passport No: E5579305, Issued on 09-06-2003, while House shifting from Chadharghat to Malakpet. If anybody found, please Cont: 7207612839. NT-Jella

★I, UPPANIVALASA BLESSY REBEKAH, Lost My Passport bearing No: A3961905. If anyone has found the Passport, please Contact: 9493860447, 9676942644. NT-329022

★I, RANGA RAM MOHAN, S/o. R.Venkateshwar Goud, R/o. Hyd. Lost Original Link Doc. No. 3430/2000, Dated 08-09-2000, SRO Ghatkesar of My Plot No. 45/Part, S.Nos. 130, 134 & 139 @ Chengicherla, Medchal (M). If found, Ph: 9959996267. NT-329082

★I, LAKSHMI SHARMA, W/o. Late Ashok Kumar Sharma, 68 yrs., R/o. H.No. 29-99, New Vidya Nagar, Malkajgiri, Ramakrishna Puram, Hyderabad-500 056. As per Affidavit that I further Submit that on 10/01/2025 at Secunderabad to Neredmet X Roads, Hyderabad. I Lost My Husband Ex-Seaman 1st Class No. 84697 were Lost/misplaced. If found, plz. Call: 7799449608, 8978406821. NT-99774

★I, MADAPURAM YELLAIAH, S/o. Muthaiah, R/o. H.No. 2-140, Bhavani Nagar Colony, Kothur (V)&(M), R.R. Dist., that I Lost My Original Regd. Sale Deed No. 3974/2006 and Link Document No. 14324/2005, Regd. at SRO Shadnagar, Lost on 31-01-2025 while travelling from Narsingi premises to Kothur. If found, please Contact: 6302318955. NT-337397

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం... మన "నమస్తే తెలంగాణ" క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం...

4 లైన్లకు రూ.400/- (5% GST అదనం) ప్రతి అదనపు లైనుకు రూ.75/-

పూర్తి వివరాలకు: "నమస్తే తెలంగాణ" ప్రధాన కార్యాలయం, #8-2-603, 1/7, 8 & 9, Krishnapuram, Rd. No.10, Banjara Hills, Hyderabad-34. Cell: 9848077857

దిల్‌సుఖ్‌నగర్ : 9182777805
మల్కాజిగిరి, E.C.I.L : 9182777125
ఉప్పల్, తార్నాక : 9182777209
L.B.నగర్, వనస్థలిపురం : 9182777808
లిబర్‌పేట్, మెహిదీపట్నం : 9182777126
B.N.రెడ్డి నగర్, సంతోష్‌నగర్ : 9182777204
కూకట్‌పల్లి, బాలానగర్ : 9182777205

మత్తు పదార్థాల నివారణపై ప్రత్యేక దృష్టి పెట్టండి

సమీక్షా సమావేశంలో ఈడీ కమలాసన్‌రెడ్డి

సిటీబ్యూరో, ఫిబ్రవరి 5 (నమస్తే తెలంగాణ): రాష్ట్రంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల సరఫరా, వినియోగంపై ప్రత్యేక దృష్టి పెట్టాలని ప్రొహిబిషన్ అండ్ ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరెక్టర్ వీబీ కమలాసన్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. ఎక్సైజ్ ఎన్‌ఫోర్స్‌మెంట్ పనితీరుపై బుధవారం నాంపల్లిలోని ఆబ్కారీ భవన్‌లో ఏర్పాటు చేసిన సమీక్షా సమావేశంలో ఆబ్కారీ నేరాల నియంత్రణ, డ్రగ్స్, గంజాయి నిర్మూలన, తదితర అంశాలపై ఈడీ.. అధికారులకు సూచనలు జారీచేశారు. ఎస్‌టీఎఫ్ బృందాలు గత నెలలో నమోదు చేసిన ఎన్‌డీపీఎల్, ఎన్‌డీపీఎస్, గుడుంబా, అక్రమ మద్యం, తాడి అడ్మినిస్ట్రేషన్‌లో నమోదు చేసిన 53కేసుల వివరాలను పరిశీలించారు. నాలుగు ఎస్‌టీఎఫ్ బృందాలు గుడుంబాపై 8కేసులు, నాన్‌డ్యూటీ పెయిడ్ ఎన్‌డీపీఎస్‌లో 32కేసులు, ఎన్‌డీపీఎల్‌పై 5కేసులు, ట్రేడ్ వయోలెన్స్‌పై 7కేసులు నమోదైనట్లు ఈడీ వివరించారు. నాన్‌డ్యూటీ పెయిడ్ లిక్కర్, డ్రగ్స్‌పై కలిపి మొత్తం 40 కేసులు నమోదు చేయడం పట్ల ఈడీ సంతృప్తి వ్యక్తం చేశారు. అంతే కాకుండా ఇటీవల గోవా నుంచి నగరానికి తరలిస్తున్న నాన్‌డ్యూటీపెయిడ్ మద్యంను పెద్ద ఎత్తున పట్టుకున్న సిబ్బందిని ఈడీ అభినందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. గత నెలలో పనితీరు సంతృప్తికరంగా ఉందని, ఈ నెలలో కూడా ఆదే స్ఫూర్తితో మరింత వేగం పెంచాలని, ముఖ్యంగా డ్రగ్స్, గంజాయి కేసుల్లో నిందితులకు త్వరితగతిన శిక్ష పడేలా కేసుల దర్యాప్తును పటిష్టంగా చేయాలని సూచించారు. నగరంలో డ్రగ్స్, గంజాయి వంటి మత్తు పదార్థాల ఆనవాలు లేకుండా ఎన్‌ఫోర్స్‌మెంట్ బృందాలు పనిచేయాలని సూచించారు. అనంతరం 'ఆపరేషన్ ధూల్‌పేట'లో ప్రతిభ కనబరిచిన నలుగురు ఎస్ఐలు, ముగ్గురు కానిస్టేబుళ్లకు ఈడీ ప్రశంసా పత్రాలను అందచేశారు. ఈ సమావేశంలో జాయింట్ కమిషనర్ ఖురేషి, అసిస్టెంట్ కమిషనర్ ప్రణవి, అదనపు ఎస్పీ భాస్కర్, ఎస్‌టీఎఫ్ ఈఎస్ అంజిరెడ్డి, ప్రదీప్‌రావు, తిరుపతి యాదవ్, తదితరులు పాల్గొన్నారు.

ఫోర్జరి